31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 09 డిసెంబర్ 2025 పేజీలు : 8


## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

- టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, పత్రికకు అనుబంధ కాదు
- గత రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు
- త్వరలో నూతన రాష్ట్ర, జిల్లా కమిటీల ఏర్పాటు
- వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య



చురకలు ప్రతినిధి,ఖమ్మం / డిసెంబర్ 08 : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు సాధించేవరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని కోణార్క్ హెూటల్‌లో 2లో

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల,డిసెంబర్ 8 : బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 8 : పోలింగ్ లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించి పలు అంశాల మీద ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ప్రతీ అంశంపై క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి. ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పినో డైరీ నింపడం, అన్ని ఫార్మ్ ఎలా నింపాలి, పోలింగ్ ఏజెంట్ల సంతకాలు ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్సుల సీలింగ్, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ, సర్పంచ్, ఉప సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని, అందుబాటులో ఉన్న బంధువుల ఇంటికి గాని, అభ్యర్థుల ఇంటికి గాని వెళ్లరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముందు రోజు నుండి కౌంటింగ్ వరకు ప్రిసైడింగ్ అధికారుల కార్యాచరణ, విధులు, బాధ్యతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్లు వివరించారు. శిక్షణ జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపీడీఓ స్వరూప, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్‌లో హెూరాహెూరీ

- అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న పంచాయతీ ఎన్నికలు

(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి,హుజురాబాద్)

హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం హెూరాహెూరీగా సాగుతోంది. మొదటి విడతలో భాగంగా ఈ నెల 11 కమలాపూర్ మండలంలో ఎన్నికలు జరగనున్నాయి. మూడు ప్రధాన పార్టీలు అభ్యర్థులను నిలిపాయి.పంచాయతీ ఎన్నికలే అయినప్పటికీ అందరూ వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.బిఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ కమలాపూర్ మండలంలో పాగా వేసి ప్రచారం నిర్వహిస్తున్నారు.ముగ్గురు ఇక్కడ తమ ఆధిపత్యాన్ని చాటాలని ప్రయత్నం చేస్తున్నారు.కమలాపూర్‌లో జరిగితే.. నియోజక వర్గంలోని మిగతా మండలాలు హుజు రాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట,వీణవంక మండలాల్లో ఎన్నికలు ఈనెల 17న జరగనున్నాయి. కమలాపూర్ మండలంలో ఈ నెల 11 నే పోలింగ్, కౌంటింగ్ జరిగి ఫలితాలు వస్తాయి. అయితే ఈ ప్రభావం మిగతా మండలా లపై పడే అవకాశం ఉన్నందున కౌశిక్,ఈటల,ప్రణవ్ దీన్ని సవాల్‌గా తీసుకున్నారు.ఎత్తులు, పైఎత్తులు,వ్యూహ ప్రతివ్యూహాలతో పంచాయతీ రాజకీయాలను నేతలు రక్తికట్టిస్తున్నారు.



### ఎన్నికల విధులు

## రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వోలదే బాధ్యత
- డిసెంబర్ 9న రెండో విడత, డిసెంబర్ 12న మూడో విడత పోలింగ్
- సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) డిసెంబర్ 08 : ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 2లో

## అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా...

**-సర్పంచ్ అభ్యర్థి దువ్వ ఉదయ ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 08 :** యూసుఫ్ నగర్ గ్రామ అభివృద్ధికి తన సేవలను అంకితం చేసుకునే భాగ్యం కల్పించాలని బీజేపీ సర్పంచ్ అభ్యర్థి దువ్వ ఉదయ ఈశ్వర్ గ్రామస్తులను కోరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, తమకు కేటాయించిన ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఆయన, ప్రజల ఆశీస్సులతో విజయం సాధించే నమ్మకం వ్యక్తం చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**-ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 8** వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పెద్దపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ అన్నారు. రవాణా శాఖ నిబంధనలు తప్పితే జరిమానాలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని లేకపోతే జరిమానాలు తప్పవని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సిఐ అనిల్ వాహనదారులకు తెలియజేశారు. వాహనదారులు కచ్చితంగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేస్తే కేసులు తప్పవన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ లను జంప్ చేయవద్దని వాహనదారుల రక్షణ కోసమే సిగ్నల్ ఏర్పాటు చేశామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులతోపాటు వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. స్పెషల్ డ్రైవ్ లో నిబంధన ఉల్లంఘించిన పలువురికి జరిమానాలు విధించారు.

## వలస ఓటర్లపై అభ్యర్థుల స్పెషల్ ఫోకస్

**-రానుపోను ఖర్చులు మావే.. పైఖర్చులు కూడా ఇస్తాం..**

**-హామీ తీసుకుని ముందుగానే ఫోన్పే.. గూగుల్ పేలో చెల్లింపులు**

**-ఓటరు జాబితా ఆధారంగా ఓటర్ల అకౌంట్లు సేకరిస్తూ సంప్రదింపులు**

**చురకలు విలేఖరి చిగురుమామిడి డిసెంబర్ 8:** చిచ్చా నమస్తే.. అంతా మంచిదేనా.. సర్పంచ్గా పోటీచేస్తున్న.. 11న మన పోలింగ్ ఉంది. పిన్ని, చిన్నోడు, నువ్వు బుధవారం సాయంత్రంలోగా ఊరికి వచ్చేలా ప్లాన్ చేసుకో. ఏం ఫికర్ పడకు. రానుపోను చార్జీలతోపాటు పైఖర్చులు కూడా చూసుకుంట. ఈ నంబరుకు ఫోన్ పే ఉందికదా? రవా ణా చార్జీలు పంపుతా.. లేదా.. మన ఊరోళ్లు మీ కాలనీలో ఎవరైనా ఉంటే ఓ కారు మాట్లాడుకోని అందరూ రండి.. కిరాయి నేనేఇస్త. నామీద ఒట్టే.. నువ్వు తప్పకుండా రావాలె. నాకు ఓటెయ్యాలె?– వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వలస ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు పడుతున్న పాట్లకు ఇది నిదర్శనం.గ్రామం యూనిట్గా జరిగే సర్పంచ్ ఎన్ని కల్లో ప్రతీ ఓటు కీలకమే. స్వల్ప తేడా ఓట్లతోనే ఫలితం తారుమారయ్యే అవకాశాలు ఉంటాయి. స్థానిక ఎన్నికలను అభ్యర్థులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రతీ ఓటరుపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. 'నువ్వా.. నేనా' అన్నట్లు ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకు శతవిధాలా యత్ని స్తున్నారు. పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ వార్డుల వారీగా అనుకూల ఓట్లపై ఆరా తీస్తూ వారిని ఎలాకలవాలి? అనే దానిపై ప్లాన్ చేస్తున్నారు.

**ఉపాధి కోసం వెళ్లినవారిపై ఫోకస్..**

ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన గ్రామ ఓటర్లపై అభ్యర్థులు దృష్టి సారిస్తున్నారు. ఎంతమంది, ఎక్కడెక్కడ ఉన్నారని తీస్తున్నారు. అభ్యర్థుల కుటుంబసభ్యులు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్ల ద్వారా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు.

# ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

సౌకర్యం కల్పించాలని, ఆ సమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు.ప్రతి మండల ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఫారం 14, ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ, నిబంధనల పై రిటర్నింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని లేని పక్షంలో సిబ్బంది నుంచి సరైన పద్ధతిలో పని తీసుకోవడం సాధ్యం కాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయా లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అవుతుందని, కౌంటింగ్ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశం గుర్తుంచుకోవాలని అన్నారు.పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు.పోలింగ్, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎంపిక పూర్తయు, ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు రిటర్న్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పూర్తి బాధ్యతగా ఉండాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనే మా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.జర్నలిస్టుల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు.జర్నలిస్టులను అయోమ యానికి గురి చేసేందుకు, సంఘం తమదే అన్నట్లుగా కొందరు మాజీ నాయకులు చేస్తున్న ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు.ఫెడరేషన్లోని వ్యవ స్థాపక సభ్యులు అన్ని జిల్లాలు తిరుగుతూ సంఘం బలోపేతానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో కూడా సంఘాన్ని బలోపేతం చేయడానికి త్వరలో జిల్లా మహాసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ప్పటికీ జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలి స్టుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి టీడబ్ల్యూ జేఎఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు.



జర్నలిస్టుల పక్షాన నిలబడి సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతరం పోరాడు తోందని అన్నారు.జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలని,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పూర్తిగా జర్నలిస్టుల సంక్షేమం కోసమేనని మామిడి సోమయ్య మరోసారి స్పష్టం చేశారు.ఎలాంటి రాజకీయ పార్టీ ప్రభావం లేకుండా, పూర్తిస్థాయి స్వతంత్రతతో టీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తోందని చెప్పారు.గతంలో కొందరు సంఘం పేరును దుర్విని యోగం చేసి వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు యత్నించారని విమర్శిం చారు.ఇకపై అలాంటి వాటికి తావులేకుండా క్రమశిక్షణాత్మక విధానాల తో సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంతో పాటు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా,వేతన భద్రత,వృద్ధాప్య పెన్షన్,అక్రెడిటేషన్ విధానాల్లో పారదర్శకత వంటి అంశాలపై కూడా ప్రభుత్వ స్థాయిలో సమగ్ర పోరాటం చేపడతామని తెలిపారు.ఈ సమస్యల న్నింటిపై త్వరలో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు వివిధ దశల్లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.ఖమ్మం జిల్లా జర్నలిస్టులు సంఘ పునర్నిర్మాణం లో చురుకుగా పాల్గొని బలమైన కమిటీ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న జిల్లా కమిటీల్లో యువ జర్నలిస్టులకు సముచిత ప్రాధాన్యం ఇస్తామని, అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల సలహాలు, మార్గదర్శకత్వం తోనే సంఘాన్ని ముందుకు నడిపిస్తా మని పేర్కొన్నారు.జర్నలిస్టుల సమస్యల సాధన కోసం చిన్న పెద్ద పత్రికలతో పాటు అందరూ జర్నలిస్టులు తమతో కలిసి రావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ లక్ష్యాలను స్వాగతిస్తూ పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం తీసుకునే ప్రతి పోరాటంలో భాగస్వాములుగా ఉంటా మని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో సమిష్టి ఉద్యమంతోనే జర్నలిస్టుల హక్కులను సాధించగలమని నినాదాలు చేస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. ఖమ్మం జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్గా టీ. సంతోష్ చక్రవర్తి, కో-కన్వీనర్లుగా అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, నానబాల రామకృష్ణ, వందనపు సామ్రాట్‌లను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇప్పటివరకు ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలన్నీ రద్దు చేసినట్లు, త్వరలో కొత్త రాష్ట్ర కమిటీతో పాటు అన్ని జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. గోపాల్, పాల్వాయి జానయ్య, రఘురాం, సాదిక్ పాషా, న్యాయ సలహాదారులు పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 8:** ఈ నెల 11 నా మొదటి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డిసీపీ భూక్యా రాం రెడ్డి అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రలను పరిశీలించారు.ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు,యువత,



గ్రామస్తులు,ఎన్నికల రోజు గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో తొమ్మిది గ్రామాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని సమస్యాత్మక కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రశాంతత వాతావరణంలో ఎన్నికలు జరిగే అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల్లో ప్రతి ఓటరు ఎలాంటి భయాందోళనలు, ఒత్తిళ్లకు గురికాకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ వెంకటేష్ ఉన్నారు.

# ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా సహకరించాలి

**-వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్**



**చురకలు విలేకరి ఎండపల్లి డిసెంబర్ 08 :** గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఉద్రిక్తతలూ లేకుండా, పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి గ్రామస్థుడు సహకరించాలని వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూఅక్రమ మద్యం రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు, యువత, గ్రామస్తులు ఎలాంటి గొడవలకు పాల్పడకూడదని హెచ్చరిస్తూ, సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారాయన.ప్రతి ఓటరు భయపడకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక పనులు చేసిన వెంటనే 100 డయల్ చేయాలని, లేదా స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్ 8712656827కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# స్వేచ్ఛయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్

**-ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 8 :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితా పూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సి.ఐ సుధాకర్ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలంతా ఎన్నికల సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ఎస్సులు ఉమా సాగర్, గీత, సుధీర్ రావు, రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల

# పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 08 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



# మంథని మండల శాఖ అధ్యక్ష కార్యదర్శుల నియామకం

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ డిసెంబర్ 8 :** పిఆర్టియుటి ఎస్మండల అధ్యక్షులుగా ఎగ్గడి సురేష్ మరియు ప్రధాన కార్యదర్శిగా పచ్చిక స్వరూప గారిని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి తెలియజేసారు.వీరి నియామకం తక్షణమే అమలు లోకి వస్తుందని అయన తెలిపారు.కాగా వీరి నియామకం పట్ల మండలశాఖ హర్షం వ్యక్తం చేసారు.తమను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణ మూర్తి మరియు ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు పిఆర్టియు సంఘ నియమావాలిని గౌరవిస్తూ జిల్లాశాఖ ఆదేశించిన కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.





# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



**చురకలు విలేకరి,ధర్మపురి,డిసెంబర్ 8 :** ధర్మపురి మండల ప్రజలు సోషల్ మీడియా వాట్సప్, తదితర మాధ్యమాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా పోస్టులు పెడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ధర్మపురి ఎస్ఐ గురక మహేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వాట్సాప్ లో గాని, ఇతర సోషల్ మీడియాలో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యాలు చేయరాదని, రెచ్చగొట్టే మెసేజ్‌లు పంపరాదన్నారు.అన్ని వాట్స్ అప్ గ్రూప్ లు, ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయన్నారు.ఓటర్లందరూ తప్పకుండా తను ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట,డిసెంబర్ 08 :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మీడియా సెంటర్ లో సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి,వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల రిజిస్టర్ పరిశీలించి,వివరాలు తెలుసుకున్నారు.పరిశీలనలో కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నేతకు మాతృ వియోగం

**-పరామర్శించిన కాంగ్రెస్ నేత ప్రణవ్**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, డిసెంబర్ 8 :** హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నేత పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి తల్లి సమ్మక్క సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత ప్రణవ్ పోలంపల్లి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. సమ్మక్క మృతికి సంతాపం తెలిపి మృతదేహం వద్ద నివాళులర్పించారు. మాజీ ఎంపిపి ఇరుమళ్ల రాణి, మాజీ జెడ్పిటిసి మొలుగూరి సరోజన బి ఆర్ ఎస్ నేత ఇరుమళ్ల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్, మొలుగూరు ప్రభాకర్, పంజాల సదానందం, గుడికందుల బాబు, పాత్రికేయుడు గన్ను శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సిరిమళ్ళ రాజు, రాములు, మాజీ ఎంపిటిసి నాగరాజు, సాయిబాబా తో పాటు పలువురు శ్రీనివాస్ రెడ్డి, ఆదర్శన్ రెడ్డిల కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

**-మద్యం రవాణా, బెల్ట్ షాపులపై నిఘా**

**-వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్ డిసెంబర్ 08 :** పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని,జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఎస్సైఉదయ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల పరిచయ కార్యక్రమం సందర్భంగా పంచాయతీ ఎన్నికల పై మాట్లాడారు,అక్రమ మద్యం రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలతో పాటు, బెల్ట్‌షాపులు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు, యువత, గ్రామాల్లో ఎలాంటి గొడవలకు పాల్పడరాదని, సోషల్ మీడియాద్వారా ఎలాంటి విద్వేషపూరిత, రెచ్చ గొట్టే పోస్టులు పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు.ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కుపిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

**-తెలంగాణ భవిష్యత్తును గ్లోబల్ సమ్మిట్ ఆవిష్కరించింది**

**-తెలంగాణ రైజింగ్ స్లోగన్ కు ప్రపంచం ఫిదా**

**-యువతకు ఉద్యోగాల సాధనే లక్ష్యం**

**-ప్రపంచ పటంలో హైదరాబాద్ స్థానమే ధ్యేయం**

**-గ్లోబల్ సమ్మిట్‌లో స్టాళ్లను పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ తో పెట్టుబడులకు హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీ స్వర్గదామంగా ఆవిష్కృతం కానుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైసింగ్ స్లోగన్ కు ప్రపంచ దేశాలు ఫిదా అయ్యాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ కు సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై ప్రపంచ దృష్టిని అక్కర్శించేలా ఉన్న స్టాళ్లను పరిశీలించారు. టాప్ మోస్ట్ కంపెనీస్ ఇన్వెస్ట్మెంట్తో తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించబోతున్నాయని, హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు వరల్డ్ లార్జెస్ట్ కంపెనీస్ ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆలోచన విధానాలతో గ్లోబల్ సమ్మిట్ అద్భుతాలు సృష్టిస్తోందని అన్నారు. కంపెనీల ఏర్పాటుకు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వాతావరణం అనుకూలంగా ఉంటుందని అనుమతుల వేగవంతానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని సుడా చైర్మన్ తెలిపారు..ప్రపంచస్థాయి నగరాన్ని నిర్మించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు.



# ఆశీర్వదించండి రుణపడి ఉంటా



**-మోహన్ రావు పేట్ సర్పంచ్ అభ్యర్థి బొలిశెట్టి మేఘన రాజేందర్**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 08 :**

గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ఎల్లప్పుడూ వారి పక్కనే ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మోహన్ రావు పేట్ సర్పంచ్ అభ్యర్థి బొలిశెట్టి మేఘన రాజేందర్ తెలిపారు.సోమవారం ఆమె మోహన్ రావు పేట్ గ్రామంలోని వివిధ వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు.గ్రామ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపేందుకు తాను అంకితభావంతో పనిచేస్తానని మేఘన రాజేందర్ హామీ ఇచ్చారు.

# మరోసారి ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తా



**-సర్పంచ్ అభ్యర్థి కేతిరెడ్డి గంగాజల భాస్కర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 08 :** నాగులపేట గ్రామాన్ని మరోసారి అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం ఇవ్వాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి కేతిరెడ్డి గంగాజల భాస్కర్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.సోమవారం ఆమె కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటానని తెలిపారు. గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తన శక్తి సామర్థ్యాలన్నీ వినియోగిస్తానని కేతిరెడ్డి గంగాజల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**-సీఐ శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 08 :** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి వెంకటాపూర్ గ్రామాలలో సోమవారం ఎస్ఐ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్ గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ కిరణ్ లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**-యూసఫ్‌నగర్ సర్పంచ్ అభ్యర్థి పల్లి రాణీ రాజు**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,డిసెంబర్ 08 :** యూసఫ్‌నగర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి పల్లి రాణి రాజు గ్రామస్తులను కోరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసి మాట్లాడిన ఆమె, గ్రామ సమస్యలను పరిష్కరించి యూసఫ్‌నగర్‌ను అభివృద్ధి మార్గంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**-యూసుఫ్‌నగర్ సర్పంచ్ అభ్యర్థి ముక్కెర నర్సు లింబాద్రి**




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 08 :** యూసుఫ్‌నగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి ముక్కెర నర్సు లింబాద్రి గ్రామ ప్రజలను కోరారు .కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పథాన్ని బలోపేతం చేయడంలో ప్రజా సహకారం అత్యంత అవసరమని తెలిపారు. తమకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అతడు కోరారు.

# సింగరేణిలో రక్షణ పక్షోత్సవం ప్రారంభం

**-ఓసీ1లో రక్షణ పతాకం ఆవిష్కరణ**
**-రక్షణ పక్షోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనండి**
**-ఈనెల 12న తనిఖీ కమిటీకి గనిలో రక్షణతోపని విధానాన్ని ప్రదర్శించండి**
**-ఓసీ1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** సింగరేణిలో రక్షణ పక్షోత్సవం-2025 ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో రక్షణ పక్షోత్సవం పేరిట ఒక్కో రోజు ఒక్కోగనిని కార్పొరేట్ రక్షణ బృందం గని రక్షణ సంబంధించిన విషయాలపై తనిఖీ చేసి మార్కులు కేటాయించి బహుమతులు నిర్ణయిస్తారు. సోమవారం మొదలై ఈనెల 20 తారీకు వరకు నిర్వహించే ఈ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఆర్జీ3 ఓసీ1లో ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, గని మేనేజర్ రావుల పాపయ్యతో కలిసి రక్షణ పతాకం ఆవిష్కరించి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఓసి1లో ఈనెల 12న శుక్రవారం రక్షణ పక్షోత్సవాల కమిటీ తనిఖీ ఉంటుందని, దానికోసం గనిలో అన్ని రకాల పనులు, చర్యలు జరుగుతున్నాయని, ఈతనిఖీలో ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని, బృందానికి గనిలో రక్షణతో పని చేసే విధానాన్ని ప్రదర్శించాలని కోరారు. గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్ రక్షణకు సంబంధించిన పనిముట్లు, పద్ధతులను గుర్తు చేసి రక్షణ ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు బైరి రమేష్, జనార్దన్, వినాయక్, యూనియన్ నాయకులు గద్దం తిరుపతియాదవ్, మల్లేష్ యాదవ్, శేఖర్, రక్షణ కమిటీ సభ్యులు, ప్రభాకర్ రెడ్డి, సాంబయ్య, వెంకట్ రాజం, రాజేందర్, ప్రవీణ్ రెడ్డి, నరేష్ కుమార్, ఓదయ్య, బుగ్గాజి, వేదప్రియ, మౌన్య, తదితరులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మొన్న ఎమ్మెల్యేకు నేడు సర్పంచ్‌కు పోటి చేస్తున్న దేవయ్య యాదవ్

**-మాజీమంత్రి కేటీఆర్‌తో ఎమ్మెల్యేగా పోటీపడి ఓటమి పాలైన దేవయ్య యాదవ్ సర్పంచిగా గెలిచేనా ?**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 08 :** ఎల్లారెడ్డి పేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రతినిధి ద్యాస దేవయ్య యాదవ్ మొన్న సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం నుండి ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ పార్టీ నుండి ఎంఎల్యేగా పోటి చేయగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం రాజన్నపేట గ్రామానికి కేటాయించిన జనరల్ స్థానం నుండి సర్పంచ్‌గా పోటి చేస్తు న్నారు. సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గం నుండి మాజీ మంత్రి కెటిఆర్ ఎంఎల్యేగా గెలుపొందగా దేవయ్య యాదవ్ ఓటమికి పాలయ్యాడు. మాజీ మంత్రి కేటీఆర్‌తో ఎంఎల్యేగా పోటీపడి ఓటమి పాలైన దేవయ్య యాదవ్ సర్పంచ్‌గా గెలిచేనా అని పలువురు అనుకుంటున్నారు. నేడు సర్పంచ్ పదవికి పోటి పడుతున్న ద్యాస దేవయ్యయాదవ్ చల్ల బాపురెడ్డి, గోగూరి బాపురెడ్డి నెమలికొండ శ్రీనివాస్, చల్ల సుధాకర్ రెడ్డి, చల్ల రవిందర్ రెడ్డి, రెడ్డిమల్ల సత్యనారాయణలతో పోటి పడుతున్నారు.

# ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

**-దుమ్ముతో అనారోగ్య బారిన పడుతున్నామని గ్రామస్తులు**



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 08 :** ఇసుక లారీలతో అనారోగ్య బారిన పడుతున్నామని ఇసుక లారీలను వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానేరు మండలంలోని ఇసుక రైతుల నుండి ఇసుక ను తరలిస్తున్న లారీలు అధిక స్పీడ్ తో వెళ్లడంతో దుమ్ము లేసి గ్రామస్తులు అనారోగ్య బారిన పడడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా లారీలు వెళ్లడంతో ప్రమాదం జరిగే ప్రమాదం ఉందని వాపోతున్నారు. దుమ్ము లేవకుండా వాటర్ క్యూరింగ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. దీంతో సంబంధిత ఇసుక కాంట్రాక్ట్ తో మాట్లాడంతో సమస్య సద్దుమణిగింది.

# ఎవరైనా వేదిస్తే షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 8 :**

మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి అని షీ టీం ఇన్చార్జిఎస్ఐ లావణ్య అన్నారు. రామ గుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, గోదావరిఖని, గాంధీ నగర్ లోని గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయిల జోలికి వెళ్లే ఎలాంటి చెర్యలు తీసుకోబడు తాయానీ తెలిపారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు, హెడ్ మాస్టర్ మల్లారెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నాగారాన్ని అభివృద్ధి చేస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో కమాన్ పూర్ మండలం నాగారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి పొనుగంటి కుమార్ తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో మొట్టమొదటిసారిగా సర్పంచ్ బరిలో ఉన్నానని నాగారం ప్రజలు తమను దీవిస్తే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తానని కుమార్ పేర్కొన్నారు. నాగారం రంజాన్ ఇంటి నుండి గుట్ట వరకు పూర్తిస్థాయిలో రోడ్డు వేస్తానని కుమార్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగారంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వాడలో పూర్తిస్థాయిలో వీధిలైట్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం గ్రామ ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తానని తనను ఆశీర్వదించాలని మీ ఆశీర్వాదాలే నాకు శ్రీరామరక్ష అని కుమార్ అన్నారు. సీనియర్ నాయకుల సహాయ సహకారాలతో మరియు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాను. ప్రజలు ఆశీర్వదించి కోరారు. శాల పల్లె ఆర్ డబ్ల్యు ఎస్ రోడ్డు నుండి శాల పల్లె వరకు చేస్తానని కుమార్ అన్నారు.

## ఖని ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా సురభి శ్రీధర్ ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** గోదావరిఖని ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా , సురభి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సర్వ సభ్య సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా సురభి శ్రీధర్ ను ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. తనపై నమ్మకంతో క్లబ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకున్నందుకు అధ్యక్ష మాధవరావు, ప్రధాన కార్యదర్శి గద్దం శ్యాం కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. సురభి శ్రీధర్ ఎన్నిక పట్ల పాత్రికేయులతో పాటు పలువురు హర్ష వ్యక్తం చేశారు.

## సెంటినరీ కాలనీ డిస్పెన్సరి తనిఖీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం సెంటినరీ కాలనీ డిస్పెన్సరిని తనిఖీ బృందం కన్వీనర్ డాక్టర్ పి. రమేష్ బాబు, ఇతర సభ్యులు సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉద్యోగి ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని, అందుకు వైద్య బృందం చేస్తున్న సేవలు ఎంతో బాగున్నాయని అన్నారు. తదుపరి ఉత్తమప్రతిభ కనబరచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం డిస్పెన్సరీ నందు గల రికార్డులను తనిఖీ బృందం పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కార్పొరేట్ ఐటీ విభాగం డీజీఎం పి. హరిశంకర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శేషగిరిరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి. శంకర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** గోదావరి అని ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా వర్ధినేని సుధాకర్ రావు అలాగే కార్యవర్గ సభ్యునిగా గతి గంటి రవీందర్‌లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .దశాబ్దల చరిత్ర గలిగిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.ఆదివారం రోజున స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఎన్నికల్లో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు అంతా కూడా మూకుమ్మడిగా కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు.అధ్యక్షులుగా మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాం కుమార్,కోశాధికారిగా తాడబోయిన రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సుధాకర్ రావు, తగరపు శంకర్, జీవన్ బాబు, కేసు వాసు, సమ్మయ్య, సంయుక్త కార్యదర్శి గా బిక్షపతి, కుమారస్వామి, మామిడి అశోక్, సురభి శ్రీధర్, ఆర్గనైజ్ సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దయానంద్ గాంధీ, భాస్కర్



రాం శంకర్, సదానందం,పి.కిశోర్, శ్రీనివాస్, కోలా లక్ష్మణ్, కొండార్ రెడ్డి,జి. రవీందర్, శ్రీధర్,కె. మనోహర్ రెడ్డి, దినేష్,తిరుపతి,బొల్లం మధుబాబు, మూల శంకర్,వరుణ్,రంగు శ్రీనివాస్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా సీనియర్ జర్నలిస్టులు ఎల్లంకి లచ్చయ్య పాలకుర్తి విజయ్ కుమార్ మ్యాజిక్ రాజా వ్యవహరించారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్



గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్,సీనియర్ పాత్రికేయులు మాదాసు రామ్మూర్తి, వంశి, కోల లక్ష్మణ్,మారుతి, జక్కం సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి.**

పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టుగా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా నియామకమైన మాధవరావు తెలిపారు. కార్యవర్గం ఎన్నిక తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఔనత్యాన్ని మరింత పెంపొందించేందుకు పాటుపడతానని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్నికైన గడ్డం శ్యాం కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందు ఉంటామన్నారు. పాత్రికేయుల సంక్షేమమే మా ప్రధాన ఏజెండా అని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టులు అందరూ కూడా సొంత ఇండ్ల స్థలాల ఇప్పించే విషయంలో పూర్తిస్థాయి నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలంలోని బసంతనగర్ మరియు రాణాపూర్ గ్రామంలోని ర్యాంపు ప్రోగ్రాం లో భాగంగా కుట్టు శిక్షణా కేంద్రంలోని స్వయం సహాయక సభ్యులకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం వాటిని ప్రోత్సహించడం చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు.




సమాజంలో బాల్యవివాహాలు నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు .బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక సామాజిక మరియు ఆరోగ్యపరంగా కలిగే నష్టాలను దుష్ప్రభావాలను మహిళలకు వివరంగా తెలియజేశారు. బాల్య వివాహాలకు అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు మహిళల కోసం పనిచేసే 181 సఖి సెంటర్ సేవలు, లింగ వివక్షత గురించి మహిళలకి తెలియజేశారు. నశముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల మాట్లాడుతూ యువత మత్తుకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మత్తు ప్రభావ అంశంపై మరియు దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం భాగ్యమ్మ ,సీసీ రాంబాయి, ఎం ఎస్ ఎం ఈ కౌన్సిలర్ విజయ తదితరులు పాల్గొనడం జరిగింది

# పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అశోక్, విజయ్ కుమార్ కోశాధికారిగా విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవరాగాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ లో సభ్యులు పూర్తి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, ముఖ్య అతిథి వడ్డేపల్లి రవీందర్ సమక్షంలో క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా ముస్త్యాల రవి కిషోర్, బుర్ర సంపత్ కుమార్, చింతకింది చంద్రమొగిలి, వడ్డేపల్లి రవీందర్, అధ్యక్షులుగా నారయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులుగా ఆకుల రమేష్, కొండ లింగమూర్తి యాదవ్, ఈదునూరి జయపాల్, సహాయ కార్యదర్శులుగా నాగులమల్యాల శివ కోటయ్యచారి, కొమిరిశెట్టి శ్రీనివాస్, మోదుంపల్లి సాగర్, కార్యవర్గ సభ్యులుగా అడిచెర్ల రమేష్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, తిరుమల సురేష్, సయ్యద్ నసీర్, సుంక మహేష్ ఏకగ్రవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు నారాయణదాసు అశోక్, పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్‌లోని సభ్యులందరి సహాయ సహకారాలతో కార్యకలాపాలను నిర్వహిస్తూ, క్లబ్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి హక్కుల సాధన కోసం క్లబ్ తరపున పోరాటంలో ముందుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై రెండు మూడు రోజుల్లోనే కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గణపతికి చవితి తిథి ఎంతో ప్రీతిపాత్రమైనది

**-సంకష్టహర చతుర్థి దీక్షతో సంకటాలు తొలుగుతాయి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** ప్రతి నెలలో పౌర్ణమి తరువాత వచ్చే చవితి తిథిని సంకష్టహర చతుర్థిగా పరిగణిస్తారు.గణపతికి ఎంతో ప్రీతి పాత్రమైనది చవితి తిథి.మార్గశిర మాసం శుక్లపక్షం సోమవారం రోజున సంకష్టహర చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులు రాత్రి 8.17నిమిషములకు చంద్రోదయం కాలం.చంద్రోదయ సమయమునకు చవితి తిథి ఉంటే సంకష్టహర చతుర్థి గా పరిగణిస్తారు. మంథని పట్టణంలోని తమ్మిచెరువుకట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయంలో భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.ఈ రోజున గణపతి అగురాత మహాగణపతి అనే నామంతో పూజలు అందుకున్నారు.అలాగే శ్రీ దుర్గా పీఠంలో పూజలు అందుకున్నారు. మానవులు తమ దైనందిన జీవితంలో వచ్చే సంకటాలను తొలగించుకోవడానికి ఈ దీక్ష చేపడతారు. ఏ శుభకార్యం చేయాలన్నా మొదట విగ్నేశ్వరున్ని పూజించడం మన సాంప్రదాయం.శ్రీ విఘ్నేశ్వరుని కృప ఉంటే ఇలాంటి కష్టములు దరి చేయవు ఎలాంటి కష్టములైన తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

# పిఆర్‌టియుటిఎస్ ముత్తారం మండల శాఖ అధ్యక్షులుగా నారాయణరావు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 8 :** పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులుగా ఆర్ నారాయణరావు మరియు మండల అసోసియేట్ అధ్యక్షులుగా సిహెచ్.వెంకటేశ్వర్లుని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు పిఆర్‌టియుటి ఎస్ జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి తెలియజేసారు.వీరి నియామకం తక్షణమే అమలు లోకి వస్తుందని అయన తెలిపారు.కాగా వీరి నియామకం పట్ల మండలశాఖ హర్షం వ్యక్తం చేసారు.తమను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణ మూర్తి మరియు ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ లకు మరియూ మండల కార్యదర్శి చొప్పరి తిరుపతికి ధన్యవాదాలు తెలిపారు.పిఆర్టియు సంఘ నియమావాలిని గౌరవిస్తూ జిల్లాశాఖ కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని నూతన అధ్యక్షులు తెలిపారు.

# ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు



**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట,డిసెంబర్ 08 :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు.అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో 6వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**-సిపిఐ బలపరిచిన అభ్యర్థి ఉస్మాన్ పాష ఇంటింటి ప్రచారం**



**చురకలు విలేఖరి చిగురుమామిడి డిసెంబర్ 8 :** అందరి సహకారంతో ఆరవ వార్డును ఇందుర్తి గ్రామంలోని ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిదుతానని సిపిఐ బలపరిచిన ఆరవ వార్డు అభ్యర్థి ఎండి ఉస్మాన్ పాష సోమవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజలు అందరూ బాగుండాలి,గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకునే వ్యక్తులము మేము..గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసే అవకాశం మాకు కల్పించండి. మందుకు, విందుకు ఆశపడి మీ విలువయిన ఓటును అమ్ముకోకండి. గ్రామ అభివృధి కి మీరే అడ్డంకిగా మారకండి.ఓటరు మహాశయులారా ఒక్క అవకాశం మాకు ఇవ్వండి.మీ ఓటు వేసి గెలిపించండి. వార్డును అన్ని అభివృద్ధి పనులను మనందరం కలిసి సమిష్టిగా చేసుకుందాం.ఈసారి నాకు అవకాశం ఇచ్చి వార్డు మెంబర్గా గా గెలిపించాలని కోరారు. సర్పంచ్ గా కూనలిని మల్లన్న లేడీస్ పర్స్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# వలస ఓటర్లపై అభ్యర్థుల స్పెషల్ ఫోకస్

**-రానుపోను ఖర్చులు మావే.. పైఖర్చులు కూడా ఇస్తాం..**
**-హామీ తీసుకుని ముందుగానే ఫోన్పే.. గూగుల్ పేలో చెల్లింపులు**
**-ఓటరు జాబితా ఆధారంగా ఓటర్ల అకౌంట్లు సేకరిస్తూ సంప్రదింపులు**




**చురకలు విలేఖరి చిగురుమామిడి డిసెంబర్ 8 :** చిచ్చా నమస్తే.. అంతా మంచిదేనా.. సర్పంచ్గా పోటీచేస్తున్న.. 11న మన పోలింగ్ ఉంది. పిన్ని, చిన్నోడు, నువ్వు బుధవారం సాయంత్రంలోగా ఊరికి వచ్చేలా ప్లాన్ చేసుకో. ఏం ఫికర్ పడకు. రానుపోను చార్జీలతోపాటు పైఖర్చులు కూడా చూసుకుంట. ఈ నంబరుకు ఫోన్ పే ఉందికదా? రవా ణా చార్జీలు పంపుతా.. లేదా.. మన ఊరోళ్లు మీ కాలనీలో ఎవరైనా ఉంటే ఓ కారు మాట్లాడుకోని అందరూ రండి.. కిరాయి నేనేఇస్త. నామీద ఒట్టే.. నువ్వు తప్పకుండా రావాలి. నాకు ఓటెయ్యాలి?– వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వలస ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు పడుతున్న పాట్లకు ఇది నిదర్శనం.గ్రామం యూనిట్గా జరిగే సర్పంచ్ ఎన్ని కల్లో ప్రతీ ఓటు కీలకమే. స్వల్ప తేడా ఓట్లతోనే ఫలితం తారుమారయ్యే అవకాశాలు ఉంటాయి. స్థానిక ఎన్నికలను అభ్యర్థులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ప్రతీ ఓటరుపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. 'నువ్వా.. నేనా' అన్నట్లు ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకు శతవిధాలా యత్ని స్తున్నారు. పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ వార్డుల వారీగా అనుకూల ఓట్లపై ఆరా తీస్తూ వారిని ఎలాకలవాలి? అనే దానిపై ప్లాన్ చేస్తున్నారు.

**ఉపాధి కోసం వెళ్లినవారిపై ఫోకస్..**

ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన గ్రామ ఓటర్లపై అభ్యర్థులు దృష్టి సారిస్తున్నారు. ఎంతమంది, ఎక్కడెక్కడ ఉన్నారని తీస్తున్నారు. అభ్యర్థుల కుటుంబసభ్యులు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్ల ద్వారా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. ఒక్కో గ్రామంలో సుమారు 100 నుంచి 200 మందివరకు వలస ఓటర్లు ఉన్నట్లు అంచనా వేసుకుంటూ ప్రత్యేకంగా బృందాలనూ రంగంలోకి దింపారు. వలస వెళ్లిన వారికి ఫోన్లపై ఫోన్లు చేయిస్తున్నారు. ఎక్కడ ఉన్నా పోలింగ్కు ఒకరోజు ముందుగానే స్వగ్రామాలకు రప్పించి తమకు అనుకూలంగా ఓటు వేయించుకు నేందుకు పోటీ పడుతున్నారు. వారి ఫోన్ నంర్లు సేకరిస్తూ, వాట్సప్ గ్రూపు క్రియేట్ చేస్తూ వారితో టచ్లో ఉంటున్నారు.

**ముందస్తు చెల్లింపులు కూడా..**

ముందుగానే డబ్బులు పంపిస్తే ఓటర్లు తమకు ఓట్లు వేస్తారని, లేకపోతే వేయకపోవచ్చని భావించి కొందరు అభ్యర్థులు ముందుగానే డబ్బులు ఆన్లైన్ పేమెంట్స్ చేస్తున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా ఒక్కో ఓటరుకు రాకపోకలకయ్యే ఖర్చుతోపాటు అదనంగా ఓటకు రూ.500 వరకు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. జీవనోపాధి కోసం గ్రామాల నుంచి దూరప్రాంతాలకు వెళ్లిన వారు గ్రామాల్లో జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చినవారు తమకు వచ్చే కూలి డబ్బులు నష్టపోకుండా చెల్లింపులు చేస్తామని హామీలు ఇస్తున్నారు.

**'గుర్తు' కోసం:**

పల్లె ప్రచారం జోరుగా సాగుతోంది. కొంత మంది సర్పంచ్ అభ్యర్థులు గుర్తును గుర్తుంచుకోవాలని ఓటర్లకు వారికి కేటాయించిన ఉంగరం, కత్తెర, కప్పు సాసర్లు, బ్యాట్లు, కాక్లు, జగ్గులు ఓటర్లకు పంపిణీ చేసి పడరాని పాట్లు పడుతున్నారు. కులసంఘాల సభ్యులకు నగదు ముట్టజెబుతున్నారు. యువకు లకు క్రికెట్ కిట్లు, మహిళ సంఘాలకు నగదు, ఓటర్లకు మద్యం పంపిణీ చేస్తున్నారు.

**ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్లు**

ఎన్నికల్లో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిస్తోం ది. వాట్సాప్ ద్వారా కూడా అభ్యర్థులు తమ ప్రచారం కొనసాగిస్తున్నారు. తాము గెలిస్తే ఏంచే స్తామో వివరిస్తూ వాట్సాప్ ద్వారా పంపుతు న్నారు. విందులు, వినోదాలకు ఆన్లైన్ పేమెం ట్లు చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఎలాగు పంచాయతీ పీఠాన్ని దక్కిం చుకునే ప్లాన్ చేస్తున్నారు.

# సహాయం ఎప్పుడూ ఉంటుంది

**-ఏలేటి మహిపాల్కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 08 :** కోరుట్ల నియోజకవర్గం లోని జోగినపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సర్పంచ్ అభ్యర్థి ఏలేటి మహిపాల్ రెడ్డి తరఫున గ్రామస్తులను అభ్యర్థించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను మహిపాల్ రెడ్డితో కలిసి నిలదీసి పరిష్కరించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలిపారు. మహిపాల్ రెడ్డికి కేటాయించిన ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, గ్రామాభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని ఆశీర్వదించాలని జువ్వాడి నర్సింగరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మానేరు విద్యార్థులకు పతకాలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ పోటీల్లో కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సత్తా చాటి పతకాలతో పాటు గ్రాండ్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నట్లు పిఈటి సిలీవేరి మహేందర్ తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 22 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 7 బంగారు , 11 రజత, 4 కాంస్య పతకాలను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులను మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి అభినందించారు. మార్షల్ ఆర్ట్స్ కరాటేతో విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదిగి పతకాలను సాధించి రాష్ట్రానికి,జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి,కరాటే ఇన్ స్ట్రక్టర్ కోడూరి శేఖర్ తోపాటు ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు,అభినందించారు.

## గుండారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ డిసెంబర్ 8 :** కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా అని గుండారం గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థి పిడుగు శంకర అన్నారు.ఆయన గుండారం రాజాపూర్ గ్రామాల్లో మహిళలతో యువకులతో గ్రామస్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గుండారం లో పేరుకుపోయిన పలు అభివృద్ధి పనులను చేస్తానని అన్నారు. గుండారంలో సీసీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని వేయిస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.గుండారం గ్రామంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తానని అన్నారు.ప్రజల ఆశీర్వాదమే తమకు శ్రీరామరక్షాన్ని శంకర్ అన్నారు.

## గెలిపిస్తే సైనికుల్లా పనిచేస్తా

**-ఐలాపూర్ సర్పంచ్ అభ్యర్థి దీకొండ రాజనర్సయ్య**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, డిసెంబర్ 08 :** ఐలాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సైనికుల్లా కష్టపడి సేవ చేస్తానని సర్పంచ్ అభ్యర్థి దీకొండ రాజనర్సయ్య తెలిపారు.ఇంటింటా ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గ్రామం లోని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తమకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని గ్రామ ప్రజలను కోరుతూ, అభివృద్ధి సాధనలో అందరి సహకారం అవసరమని అన్నారు.

# హుజురాబాద్లో...ఆగని బియ్యం దందా

## -విజిలెన్స్ దాడుల్లో బయటపడ్డ రేషన్ బియ్యం



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ లో రేషన్ బియ్యం దందా మూడుపువ్వులు ఆరు కాయలు గా సాగుతోంది. ప్రతినెలా రేషన్ బియ్యం వినియోగదారులు తీసుకుంటారు.కానీ చాలా మంది వారి వీధుల్లో ఉండే దుకాణాల్లో విక్రయిస్తారు.అక్కడి నుండి బ్రోకర్ల ద్వారా మిల్లులకే బియ్యం చేరుతోంది. మిల్లర్లు ఈ బియ్యాన్ని పాలిష్ చేసి విక్రయించడం,రీసైక్లింగ్ ద్వారా ఎఫ్ సి ఐ కి లెవీ పెట్టి లక్షలాది రూపాయలు ఆర్జించడం నిత్యకృత్యమైంది.తాజాగా హుజురాబాద్ లోని ఓ మిల్లుపై ఆదివారం విజిలెన్స్ అధికారులు దాడులు చేసారు.320 క్వింటాళ్ల పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. చిగురుమామిడిలో ఎడ్ల రమేష్ అనే వ్యక్తి రేషన్ బియ్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు అతన్ని పట్టుకోగా హుజురాబాద్ రైస్ మిల్ విషయం బయటపడినట్లు తెలుస్తోంది. ఐతే ఇంకా చాలా మిల్లుల్లో ఈ దందా నడుస్తున్నప్పటికీ అధికారులు మాత్రం ఈ ఒక్క మిల్లునే ఎందుకు టార్గెట్ చేసారో తెలియడం లేదు.ఈ రైస్ మిల్ యజమాని అనారోగ్యంతో ఇంటివద్దే ఉంటున్నారు.కాగా ఈ మిల్లును ఎవరు నడిపిస్తున్నారు?అన్నది తెలియాల్సి ఉంది.ఏదో ఒక కేసు చేయాలి కాబట్టి అసలు దొంగలు తప్పించుకుని అమాయకుణ్ణి బలి చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**బియ్యం ఎగ్గొట్టిన దొంగల సంగతేమిటి?**

గతంలో చాలా మంది రైస్ మిల్లర్లు ప్రభుత్వం నుండి ధాన్యం పొంది బియ్యం మాత్రం పెట్టలేదు. ఆ మిల్లులన్నీ డీఫాల్టర్ లిస్టులో ఉన్నాయి. అయితే చాలా మంది కొత్త ఫర్మ్ పేరుతొ లైసెన్సులు పొంది మళ్ళీ దందా చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కై ఇప్పటికే కోట్లాది రూపాయల ధాన్యం ప్రభుత్వానికి పెట్టకుండా మింగేశారనే విమర్శలున్నాయి. కొందరు మిల్లర్లు ప్రభుత్వం నుండి పొందిన ధాన్యం విక్రయించిన డబ్బులతో ఆస్తులు కొనుక్కున్నారు అనే విమర్శలు సైతం ఉన్నాయి. ఏది ఏమైనా విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, సివిల్ సప్లయ్ అధికారులు, మిల్లర్లు, కుమ్మక్కైనందున మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ధాన్యం రికవరీ చేయాలని పలువురు కోరుతున్నారు.

### గుండెపోటుతో

# ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మృతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 8 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా ఈరోజు (సోమవారంనాడు) మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఈరోజు ఉదయం కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా,అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్,ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతిపట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ,సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థితో చురకలు న్యూస్ చిట్ చాట్

## -ఆశీర్వదించండి..ఇందుర్తిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా
## -నన్ను గెలిపిస్తే ఇందుర్తి మండలం ఏర్పాటుకు కృషి
## మోయతుమ్మెద ఎల్లమ్మ వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మిస్తా
## హైస్కూల్ వద్ద పునరావాస షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తా
## సీపీఐ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కూన లెనిన్ మల్లన్న అభిప్రాయం



**చురకలు విలేఖరి చిగురుమామిడి, డిసెంబర్ 8 :** నన్ను గెలిపిస్తే ఇందుర్తిని గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ..గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని సిపిఐ పార్టీ బలపరిచిన ఇందుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కూన లెనిన్ మల్లన్న అన్నారు.రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా సోమవారం చురకలు న్యూస్ చిగురుమామిడి మండలంలో మేజర్ గ్రామమైన ఇందుర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కూనలేని మల్లన్నతో చిట్ చాట్ గా ముచ్చటించింది. గతంలో తన భార్య శోభారాణి చిగురుమామిడి మండల జడ్పీటిసి గా సేవలు అందించారని గుర్తు చేశారు. తన భార్య జెడ్పీటిసిగా ఉన్న సమయంలో గత రెండు దశాబ్దాల క్రితం ఇందుర్తిలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో అప్పుడున్న ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయినప్పటికీ, సకాలంలో నిధులు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో తన సొంత డబ్బులతో సంగోజీపేట చెరువు దగ్గర మంచినీటి బావి నిర్మాణం చేయించి, నిర్మించినటువంటి మంచినీటి భావించి పైపులైన్ వేయించి, చింతలపల్లిలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేయించి, చింతలపల్లి తో పాటు బీసీ క్వార్టర్స్, ఎస్సీ కాలనీకి త్రాగునీటిని అందించామని చెప్పారు. ఎస్సీ హాస్టల్ నిర్మాణం కోసం తన తండ్రిగారైన దివంగత కూన ముత్యాలు స్మారకార్థం ఒక ఎకరం స్థలాన్ని విరాళంగా అందించడమే కాకుండా, దళిత విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించామని చెప్పారు. ఇందుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయాలంటే కోహెడ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, విద్యార్థులు తీవ్రమైన అసౌకర్యాలకు గురవుతున్న సందర్భంలో జడ్పీటిసిగా గెలిచిన వెంటనే అప్పటి ఎమ్మెల్యే సీపీఐ శాసనసభ పక్ష నేత చాడ వెంకటరెడ్డి సహకారంతో ఎస్సెస్సి సెంటర్‌ను మంజూరు చేయించామన్నారు. హైస్కూల్ చౌరస్తా నుంచి సుమారు కిలోమీటర్ పొడవున కరీంనగర్ ఆటో స్టాండ్ వరకు ఆనాడు ఎమ్మెల్యే నిధులు, జిల్లా పరిషత్ నిధుల నుంచి పక్కాగా సిసి రోడ్డు నిర్మాణం చేయించామన్నారు. మోయా తుమ్మెద వాగులో త్రాగునీటి బావి నిర్మాణం చేయించి, వేణుగోపాలస్వామి ఆలయం ఎదుట ఓవర్హెడ్ నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టి ఇందుర్తిలో ఒకటి నుండి ఆరు వార్డులకు త్రాగునీటిని అందించామని పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా యువకులకు మహిళలకు స్వయం ఉపాధి వ్యక్తిగత రుణాలను అందించడం జరిగిందన్నారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు సామాజిక పింఛన్లు అందించడంలో ఎనలేని కృషి చేసినట్లు చెప్పారు. బీసీ క్వార్టర్స్ లో మహిళా సమాఖ్య భవనం నిర్మాణం చేయించామన్నారు. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గూడు లేని నిరుపేదలకు సుమారు 200 ఇంటి నివేషణ స్థలాలను అందించామని వివరించారు. ఇప్పటికైనా తను గెలిపిస్తే పెందుర్తి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, అవినీతి రహితంగా, నిస్వార్థంగా, ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా సేవలందిస్తానని చెప్పారు. ఇందుర్తి గ్రామ ప్రజలు నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించి, ఒక్కసారి అవకాశం కల్పించాలని, భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు.

**ప్రధానమైన సమస్యలు తీర్చడమే లక్ష్యం....**

ఇందుర్తిని మండలం గా ఏర్పాటు కోసం కృషి చేస్తా.ఇందుర్తి కోహెడ రోడ్డుపై ఎల్లమ్మ వాగు పైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తా.వైకుంఠ రథం ఏర్పాటుకు చేస్తా.సైడ్ డ్రైనేజీలు, మురికి కాలువల నిర్మాణం చేయిస్తా.శివారు కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా.హై స్కూల్ వద్ద పునరావస షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కృషి చేస్తా .చౌరస్తాలలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు కృషి చేస్తా.వృద్ధులు వికలాంగులు వితంతువులకు పింఛన్ల ఇప్పిస్తా. ఇండ్లు లేని వారికి ప్రభుత్వం ద్వారా ఇండ్లు ఇప్పిస్తా..నివేశన స్థలాల ఏర్పాటుకు కృషి చేస్తా.



# (పోరు)మల్లలో చతుర్ముఖ పోరు



## -హెూరాహెూరీగా అభ్యర్థుల ప్రచార జోరు
## - రాజకీయ అనుభజ్ఞులకు ఆశావహులకు మధ్య పోరు
## - జనాల మద్దతు మనీకా..? లేక మంచితనానికా..?

**చురకలు విలేఖరి,మేడిపల్లి, డిసెంబర్, 08 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హెూరాహెూరీగా సాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వేలో గ్రామ ప్రజలు ఆసక్తికర నిజాలు వెల్లడించారు. నలుగురు అభ్యర్థులు హెూరాహెూరీగా నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజల మనసులో మాట తెలుసుకునే ప్రయత్నంలో నిర్వహించిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 100 లో 60శాతం జనాలు డబ్బులకు మద్యానికి కాదు మనిషికి విలువ ఇస్తామని ఈ రోజు డబ్బులు ఇచ్చి గెలిచిన వాళ్లని రేపు మాకు కావాల్సిన పని కోసం వెళ్తే పని చేయకపోగా చులకన భావంతో చూస్తారని అలాంటి నాయకుడు మాకు అవసరం లేదని నిజాయితీగా ఓటు వేసి రేపు సమస్యలు తీర్చకపోతే నిలదీస్తాం అని అన్నారు. ఇక 30 శాతం జనాలు మాకు బాగా కావాల్సిన వారికి అంటే ఎక్కువ పరిచయస్తులు దగ్గరి బంధువు లేదా చుట్టం లేదా మా కాలనీ వారికే మా ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. మిగతా 10 శాతం జనాలు మాత్రం ఎవరు ఎక్కువ ఖర్చు పెడితే వారిదే గెలుపు అని ఆ సమయానికి మాకు ఎవరు నచ్చితే వారికే మా ఓటు అని చెప్పకనే చెప్పారు. ఇక చలి కాలంలో సైతం వేడి పుట్టిస్తున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదీ..? జనాలు మద్యానికి మనీకి లోబడకుండా నిజాయితీగా ఓటు వేసి తమ నిజమైన నాయకునికి పట్టం కడతారా లేదా వేచి చూడాల్సిందే..!